


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

సోమవారం 15-06-2026 | పేజీలు :08


## యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్స్ అందజేత

**భువనగిరి, జూన్ 14 (విజన్ ఆంధ్ర):**




రెక్కలు విప్పుకునే ప్రతి విద్యార్థి కలలకు ప్రభుత్వమే బలమైన అండ! పేదరికం చదువుకు దూరం కాకూడదనే సంకల్పంతో, నాణ్యమైన విద్యా సామగ్రితో కూడిన 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్స్' అందిస్తోంది తెలంగాణ ప్రజా ప్రభుత్వం.తెలంగాణ విద్యా రంగంలో సరికొత్త విప్లవం. విద్యార్థుల రేపటి విజయానికి ఇవాల్టి నుంచే బలమైన పునాది. అందుకే ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని పలువురు కోరుతున్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను కార్పొరేట్ విద్యా పాఠశాలలో కన్నా ఎక్కువ అందిస్తుందని పలువురు తెలిపారు.

## రక్తదాతలను ప్రోత్సహించిన వారికి గవర్నర్ చేతుల మీదుగా అవార్డుల పంపిణీ

**భువనగిరి, జూన్ 14(విజన్ ఆంధ్ర):**



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రక్తదాన శిబిరాలలో రక్తదాతలను ప్రోత్సహించడంలో, రక్తదాన శిబి రాలు నిర్వహించడంలో జిల్లాలో ముందు నిలిచిన వారికి ఆదివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ రాజభవన్ లో నిర్వహించిన రెడ్ క్రాస్ రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధానోత్సవం లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. అత్యధిక రక్తదాతలను ప్రోత్సహించిన డాక్టర్ చెల్లా జయశ్రీ, పోలీసు సంస్థ ఆధ్వర్యంలో అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించిన అడిషనల్ ఎస్పీ బి.వినోద్ కుమార్ లను గవర్నర్ అభినందించి, అవార్డులు అందజేశారు. రక్తదానాలను ప్రోత్సహించి ,ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటునందుకు జిల్లా రెడ్క్రాస్ సంస్థ సేవలను గవర్నర్ అభినందించారు. మత్తు పదార్థాలు లేని భా రత దేశంగా, టీ.బి రోగులు లేని భారత్ గా తీర్చిదిద్దాలని గవర్నర్ పిలుపు నిచ్చారు. పేదలైన ఎక్కువ వారే టీబీ రోగంతో బాధపడుతున్నారని, వారికి తోటి వారిగా ఆర్థిక సాయం చేసి ఆదుకుని , రోగ విముక్తులను చేయా లని గవర్నర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్ (ఐఏఎస్ ), పోలీసు ఉన్నతాధికారి మహేష్ భగవత్, జనరల్ సెక్రెటరీ శ్రీరాములు ,ట్రెజరర్ శ్రీనివాసరెడ్డి,రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ డిడ్డి బాలాజీ పాల్గొన్నారు.

## స్వర్ణగిరిలో స్వామివారికి పంచామృతాభిషేకం

### అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం. కన్నుల పండువగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

**భువనగిరి జూన్ 14(విజన్ ఆంధ్ర):**

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో రోహిణి నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ మదన వేణుగోపాల స్వామి వారికి ఉదయం పాలు పెరుగు తేనె చక్కర పండ్ల రసాలు పసుపు కుంకుమ చందనాదులతో నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని



శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరిం చారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

## లోక్ భవన్‌లో ఘనంగా అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, జూన్14,(విజన్ ఆంధ్ర) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో లోక్ భవన్‌లో అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు శివ్ ప్రతాప్ శుక్లా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉదయం 7 గంటలకు నెక్లెస్ రోడ్‌లో రక్తదానంపై అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం ఉదయం 9గంటలకు లోక్ భవన్ సంస్కృతి హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాతలకు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ లయన్ డా.గోలి అమరేందర్ రెడ్డి యూత్ వాలంటీర్లతో కలిసి పాల్గొని రక్తదాతలను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చేపడుతున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు.జిల్లా చైర్మన్, మేనేజింగ్ కమిటీ సభ్యుల కృషిని కొనియాడారు. నల్గొండ జిల్లా రెడ్ క్రాస్



చైర్మన్ డా.గోలి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్,జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు,సామాజిక సేవా కార్యక్రమాలు,డే కేర్ సెంటర్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని, జిల్లా లోని ప్రతి రక్తదాతకు రెడ్ క్రాస్ తరపున శుభాకాంక్షలు, అభినందనలు తెలియ జేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు,వివిధ జిల్లాల రెడ్ క్రాస్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎస్పీ భద్రతా సందేశం

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో,జూన్ 14 ( విజన్ ఆంధ్ర)**




నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థుల భద్రత,క్రమశిక్షణ, బాధ్యతాయుత ప్రవర్తనపై నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సందేశం విడుదల చేశారు.విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన,ఈ విద్యా సంవత్సరాన్ని ఉత్సాహం, క్రమశిక్షణతో ప్రారంభించి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల భద్రత పాఠశాలకు చేరుకునే ముందే ప్రారంభమవుతుందని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రెండు చక్రాల వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్,నాలుగు చక్రాల వాహనాల్లో సీట్ బెల్ట్ ధరించేలా తల్లిదండ్రులకు గుర్తు చేయాలన్నారు.ప్రయాణ సమయంలో మొబైల్ ఫోన్ వంటి దృష్టి మళ్లించే అంశాలకు దూరంగా ఉండాలని కోరారు. "రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత" అని గుర్తు చేశారు.సైబర్ భద్రతపై మాట్లాడుతూ పాస్వర్డ్లు,ఓటీపీలు,బ్యాంకింగ్ వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆన్‌లైన్‌లో పంచుకోవద్దని హెచ్చరించారు. అనుమానాస్పద సందేశాలు, లింకులు,ఫ్రెండ్ రిక్వెస్ట్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఏదైనా అనుమానం వస్తే వెంటనే తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు లేదా సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.మాదకద్రవ్యాలు, పొగాకు, మద్యం వంటి హానికర పదార్థాలకు దూరంగా ఉండాలని,చెడు స్నేహాల ఒత్తిడికి లోనుకావద్దని సూచించారు.సహ విద్యార్థులు, ఉపాధ్యాయులు,సిబ్బందిని గౌరవించాలని,ఆటపట్టించడం, వివక్ష వంటి ప్రవర్తనకు దూరంగా ఉండాలన్నారు.చదువు, వ్యాయామం,విశ్రాంతి కలిగిన సమతుల్య దినచర్య పాటించడం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.అత్యవసర సమయంలో 1098 చైల్డ్ హెల్ప్‌లైన్,100/112 సమగ్ర అత్యవసర స్పందన సేవ, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్, 8712670266 నల్గొండ జిల్లా మాదకద్రవ్యాల నిర్మూలన హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చని ఎస్పీ తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలే ముద్దు..

శాలిగౌరారం, జూన్ 14 ( విజన్ ఆంధ్ర):



నేటి సమాజంలో విద్య ప్రతి కుటుంబానికి అత్యంత ప్రాధాన్యమైన అంశం గా మారింది. ఒకప్పుడు ప్రైవేటు పాఠశాలలే మంచి విద్య అందిస్తాయనే భావన ప్రజల్లో బలంగా ఉండేది.అయితే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చోటుచేసుకుంటున్న మార్పులు, ఆధునిక సదుపాయాలు, నాణ్యమైన బోధనతో ఆ పరిస్థితి క్రమంగా మారుతోంది.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు లకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతి గదులు, పరిశుభ్రమైన వాతావరణం వంటి అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం చేపడుతున్న పలు విద్యా సంస్కరణల కారణంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యం కూడా గణనీయంగా పెరుగు తోంది.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చెందుతున్నాయి. అనుభ వజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ప్రదర్శ నలు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు, రవాణా ఖర్చులు, ఇతర అదనపు భారాలు తల్లిదండ్రులకు ఆర్థిక ఇబ్బందులను కలిగిస్తున్నాయి. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు అన్ని ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో ప్రజలు ప్రభుత్వ విద్య వైపు మొగ్గు చూపుతున్నారు.విద్యావేత్తల అభిప్రాయం ప్రకారం, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడం ద్వారా సమాజంలోని ప్రతి విద్యార్థికి సమాన విద్యావకాశాలు కల్పించవచ్చు. ప్రజా విద్య బలపడితే దేశ భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా మారుతుంది."ప్రభుత్వ పాఠశాల లను ఆదరిద్దాం... నాణ్యమైన విద్యతో పిల్లల భవిష్యత్తును నిర్మిద్దాం" అనే నినాదం నేడు మరింత బలంగా మారింది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలిసి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో విద్యా ర్థులను చేర్పించి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు మూతపడకుండా కాపాడుకుందాం.విద్య బలోపేతమే సమాజ పురోగతికి బాటలు వేస్తుంది.

# యువకుల శ్రమదానంతో రహదారి మరమ్మతులు

నడిగూడెం, జూన్ 14 (విజన్ ఆంధ్ర)



నడిగూడెం మండలం ఎక్లాస్ఖన్ పేట తండా యువకులు చేసిన ఈ ప్రయత్నం ఎంతో అభినందనీయం. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, అధికా రులు వచ్చే వరకు వేచి చూడకుండా, తమ వంతు బాధ్యతగా శ్రమదానం చేయడం సమాజానికి మంచి స్ఫూర్తిని ఇస్తుంది. ఎక్లాస్ఖన్ పేట తండా నుండి ఎక్లాస్ఖన్ పేట గ్రామానికి వెళ్లే రహదారిపై ఏర్పడిన భారీ గుంతల వల్ల పాదచారులు, వాహనదారులు,తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యం గా పాఠశాలలు, కళాశాలలు, పునఃప్రారంభం అవుతున్న నేపథ్యం లో విద్యార్థుల రాకపోకలకు ఆటంకం కలుగుతోంది, ఇది గమనించిన స్థానిక యువకులు ఆదివారం రోజున శ్రమదానం చేసి, కంకరతో ఆ గుంతలను పూడ్చివేశారు. ఈ సందర్భంలో సేవాలాల్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు గోపి రాథోడ్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు మరియు అధి కారులు వెంటనే స్పందించి ఈ రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టా లని కోరారు. ఈ కార్యక్రమంలో గోపి రాథోడ్, లావుడ్యా పవన్ కళ్యాణ్, సాయి కిరణ్ నాయక్, సైద నాయక్,మరియు తదితర యువకులు.ప్రజల కష్టాలను గుర్తించి, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయంచేసి యువకుల ఐక్యత మరియు సామాజిక బాధ్యత నిజంగా ప్రశంసనీయం. అని గ్రామస్తులు అన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ల అమలును వ్యతిరేకించాలి

భువనగిరి జూన్ 14(విజన్ ఆంధ్ర):



మున్సిపల్ కార్మికులచే సంతకాల సేకరణ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ల అమలు ను వ్యతిరేకించాలనీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమున్సిపల్ కార్మికులం దరిని పర్మినెంట్ చేయాలనీ, కనీసవేతనం రూ.26,000/లు అమలు చేయాలనీ,ప్రమాదాల్లో మరణించిన మున్సిపల్ కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలనీ,60 సంవత్సరాల వయస్సు పైబడిన కార్మికులను తొలగిస్తే, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రిటైర్మెంట్ బెన్ఫిట్ రూ. 10 లక్షలు, వారసులు లేని వారికి రూ.15 లక్షలు ఇవ్వాలనీ అన్నారు.మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు రూ.30,000/-లు మట్టి ఖర్చులు ఇవ్వాలనీ ఆదివారాలు, పండుగ సెలవు లు వారాంతపు సెలవులు, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని, ప్రతి సంవత్సరానికి సేఫ్టీ రెండు డ్రెస్సులు ,ప్రతి నెల సబ్బులు ,నూనెలు, ప్రతి ఒక్క కార్మికులకు ఇవ్వాలను,జవాన్లకు వర్క్ ఇన్స్పెక్టర్లకు ప్రమోషన్లు కల్పించాలని మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని,బయోమెట్రిక్ అటెండెన్స్ విధానంలో మార్పులు చేయాలనీ అన్నారు.పని ప్రదేశాల వద్దనే వన్ టైం హాజరు తీసుకోవాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూదరి రామచందర్ ,ఆడపు వెంకటేష్ గద్దె యాదగిరి రాజలింగం ,శంకర్ ,చల్ల రాజయ్య , రవి ,మైసయ్య, కుమార్ ,కొమవరమ్మ, మంజుల, యాదమ్మ, సత్తెమ్మ ,శాంతమ్మ ,ఉప్పు కుమారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రావ్య సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

పెన్ పహాడ్, జూన్ 14 ( విజన్ ఆంధ్ర):



యూత్ కాంగ్రెస్ సూ ర్యాపేటజిల్లాఉపా ధ్య క్షులు సంకరం మద్ది శ్రావ్య సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పెన్ పహాడ్ మండల యూత్ కాంగ్రెస్ నా య కులు, కార్యకర్త లు ఒక ప్రకటనలో వారికి హృదయ పూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.సోమవారం జరగనున్న వారి పుట్టినరోజును పురస్కరించుకొని మండల యూత్ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ స్థానిక నాయకులు మాట్లాడుతూ.. శ్రావ్య సుధీర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, నిరంతరం యువతను ముందుకు నడిపిస్తూ, ప్రజల సేవలో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సూర్యాపేట జిల్లాలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి వారు అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు.

# పూర్వ విద్యార్థులు సేవా గుణం అలవర్చుకోవాలి

సూర్యాపేట, జూన్ 14 (విజన్ ఆంధ్ర)



పూర్వ విద్యార్థులు సేవా గుణం అలవర్చుకొని సమాజంలో నిరుపేద విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆనాటి గురువులు తమ పూర్వ విద్యార్థులకు పిలుపునిచ్చారు. సూర్యాపేట మండల పరిధిలోని యండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002- 03 పదో తరగతి విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం సూర్యపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ గ్రాండ్ హోటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు ఆనాటి జ్ఞాపకాలు పంచుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నాటి గురువులు మాకు బోధించిన విలువలు సమాజంలో మాకు ఎంతో ఉపయోగపడుతున్నాయి అన్నారు. నేడు గురువులు సూచించినట్లుగా పూర్వ విద్యార్థులుగా తాము ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం నాడు తమకు చదువు చెప్పిన గురువులు కె వెంకట్ రెడ్డి, మాధవరెడ్డి, సుదర్శన్ రెడ్డి, కృష్ణమూర్తి, రేణుక లను పూలమాలలు శాలువాలు మేమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ఆర్గనైజర్స్ దాసరి సైదులు, కొలిశెట్టి రమేష్ పాలడుగు శైలజ, జానకి, సంగు మహేష్, తూడి నగేష్, పాపయ్య, నరసింహారావు,సందీప్, యండ్లపల్లి, రామారం పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు కు అందుబాటులో జీలుగు, వరి విత్తనాలు

నేరేడుచర్ల, జూన్ 14 విజన్ ఆంధ్ర



:నేరేడుచర్ల ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం కార్యాలయంలోరైతులకు కావ లసిన వరి విత్తనాలు, జీలు గులు అందుబాటులో ఉన్నా యని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ దేవులపల్లి శంకరాచారి తెలి పారు. రైతులకు వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న సందర్భంగా రైతులకు వరి విత్తనాలు జీలుగులు కావలసిన రైతులు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని వ్యవసాయ సహకారం సంఘం ఆఫీస్ నందు సంప్రదించగలరు జీలుగులు కావలసిన రైతులు వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆన్లైన్ నమోదు చేసుకొని సహకార సంఘంలో జీలుగులు తీసుకోగలరు జీలుగులు సబ్సిడీ ధరలో అందుబాటులో ఉన్నాయి వరి విత్తనాలు కావలసిన రైతులు వ్యవసాయ సహకార సంఘం ఆఫీస్ నందు సంప్రదించగలరు.

# అంబులెన్స్‌లోనే ప్రసవం..తల్లి బిడ్డ క్షేమం..

శాలిగౌరారం, జూన్ 14 (విజన్ ఆంధ్ర):



నల్లగొండ జిల్లా,శాలిగౌరారం మండల పరిధిలోని చిత్తలూరు గ్రామానికి చెందిన మేరీ (23) అనే గర్భిణీకి అకస్మాత్తుగా పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ సేవలను ఆశ్రయించారు.సమాచారం అందుకున్న వెంటనే శాలిగౌరారం 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ హేమంత్, పైలట్ యాదగిరి గ్రామానికి చేరుకుని గర్భిణిని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు బయలుదేరారు.అయితే మార్గమధ్యంలో పెర్కకొండారం గ్రామం సమీపానికి చేరుకోగానే గర్భిణీకి పురిటి నొప్పులు తీవ్రం అయ్యాయి.పరిస్థితిని గమనించిన ఈఎంటీ హేమంత్ అత్యవసర పరిస్థితుల్లో చూపాల్సిన చాకచక్యంతో స్పందించి, ఈఆర్‌సీపీ వైద్యుల సూచనల మేరకు అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం నిర్వహించారు.పైలట్ యాదగిరి కూడా సహకారం అందించారు.ఈ ప్రసవంలో మేరీ పండంటి మగబిడ్డకు జన్మని చ్చింది.అనంతరం తల్లి, శిశువును నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో చేర్పించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించి తల్లీబిడ్డల ప్రాణాలను సురక్షితంగా కాపాడిన అంబులెన్స్ సిబ్బంది హేమంత్, యాదగిరిల సేవలను ఉన్నతాధికారులు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు అభినందించారు.

## దేశపాక మల్లయ మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటు

**నార్కెట్ పల్లి, జూన్ 14(విజన్ ఆంధ్ర ):**



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన హమాలీ కూలీ దేశపాక మల్లయ్య చిత్రపటానికి సిఐటియు ఆధ్వర్యంలో జోహార్లు అర్పించారు. ఆదివారం నార్కట్ పల్లి బస్ స్టాండ్ సెంటర్ వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించించారు. ఈ సందర్భంగా చింతపల్లి బయన్న మాట్లాడుతు మల్లయ్య మూట మేస్త్రిగా కొనసాగుతూ కార్మికుల ఉద్యమాలలో కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటంలో చురుగ్గా పాల్గొనే వారిని అన్నారు ఆయన మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులందరూ కలిసి తన కుటుంబ సభ్యులను ఓదార్చి తన మృతః దేహం పై పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమనగంటి ఐలయ్య హమాలీ కార్మికులు మంద గోపాలు,లింగాల వీరయ్య, పాల రమేష్, బందెల లింగస్వామి,శంకరయ్య, ఎల్లయ్య, వెంకన్న, కార్మికులు పాల్గొన్నారు.

## 24 సార్లు రక్తదానం చేసిన వినోద్ కుమార్

**పెన్ పహాడ్, జూన్ 14 ( విజన్ ఆంధ్ర ):**



ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మండలంలోని అనంతా రం గ్రామ అంబేద్కర్ యువజన సంఘం, ఆ సంఘ సభ్యులు ముత్యాల వినోద్ కుమార్ చేసిన రక్తదాన సేవలు నేడు యావత్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.ముత్యాల వినోద్ కుమార్ తన విద్యార్థి దశ నుండి, ఎన్సిసి క్రమశిక్షణతో సమాజ హితం కోసమే పనిచేశారు. ఆయన 2015 నుండి గత కాలంలో ఏకంగా 24 సార్లు తన 'ఏబీ పాజిటివ్' రక్తాన్ని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు దానం చేసి ఎందరికో ప్రాణదాతగా నిలిచారు. ఆయనతో పాటు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కూడా గతంలో పెద్ద ఎత్తున రక్తదానాలు చేసి ఎన్నో ప్రాణాలను కాపాడారు.ప్రస్తుత ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా, వారు గతంలో చేసిన ఈ గొప్ప సేవలను మండల ప్రజలు కొనియాడుతున్నారు. రక్తం కొరత ఉన్న నేటి రోజుల్లో అనంతారం యువత సేవా నిరతి ప్రతి ఒక్కరికీ రోల్ మోడల్గా నిలుస్తోందని పెద్దలు అభిప్రాయపడుతున్నారు. వినోద్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీ సాయిసన్నిధి 19వ వార్షికోత్సవ మహోత్సవాలకు సర్వం సిద్ధం

**చింతపల్లి, జూన్ 14 (విజన్ ఆంధ్ర):**



చింతపల్లి మండలం లో శ్రీ సాయిసన్నిధి ఆలయంలో 19వ వార్షికోత్సవ మహోత్సవాలను ఈ నెల 15, 16, 17 తేదీలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటి రోజు జూన్ 15నఉదయం గణపతి పూజ తోకార్యక్రమాలు ప్రారంభమై, హోమాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సాయి నామస్మరణ, భజనలు నిర్వహించనున్నారు. జూన్ 16న మంగళవారం విశేష పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భక్తు లకు అన్నప్రసాద వితరణ చేపట్టనున్నారు. చివరి రోజు జూన్ 17న ఉద యం శ్రీ సాయిబాబా దివ్య కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. సాయంత్రం భజన కార్యక్రమాలు, సాయి పల్లకి ఉత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

## కుమ్మర్లు రాజకీయంగా సంఘటితం కావాలి

**భువనగిరి, జూన్ 14 (విజన్ ఆంధ్ర):**



కుమ్మరులు ఐక్యతతో ముందుకు వచ్చి రాజకీయ శక్తిగా మారాలని జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండల సర్వసభ్య సమావేశంలో కుమ్మరుల నూతన బాడీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కుమ్మరులు ఐక్యతతో ముందుకు రావాలి. ఐక్యతతోనే రాజకీయ శక్తి వస్తుంది.యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంతి రావు , వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ కోశాధికారి ఆమంచి రాజలింగం గార్ల నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ,కోశాధికారి తాడూరి ఆంజనేయులు , అసోసియేట్ అధ్యక్షులు తాడూరు వెంకటేష్ గార్ల ఆదేశాలతో యాదగిరిగుట్ట మండలం సర్వసభ్య సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండల బాధ్యతలు తీసుకున్న వారు బాధ్యతతో ఉండాలని, కులానికి సమయం ఇవ్వాలని అన్నారు. కుమ్మరులలో ఐక్యత ముఖ్యమని, అది ఉంటేనే మనకు రాజకీయ చైతన్యం వస్తుందని, తద్వారా మన హక్కులను సాధించుకునే దిశగా ప్రయత్నం చేయవచ్చునని అన్నారు. కుమ్మర్లు రాజకీయంగా ఎదగాలంటే మనందరం సంఘటితం కావాలని అన్నారు. ఈ సర్వసభ సమావేశంలో ముందుగా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షునిగా ములుగు నర్సింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తదనంతరం యాదగిరిగుట్ట మండల అధ్యక్షునిగా కొరటూరి మచ్చేందర్, ప్రధాన కార్యదర్శిగా కుందనపల్లి సిద్ధులు, కోశాధికారి దేవరుప్పల బిక్షపతి, గౌరవాధ్యక్షులు పారెల్లి సిద్ధులు, ఉపాధ్యక్షులు జాగిళ్ళపురం లక్ష్మయ్య దొమ్మాటి వేణుగోపాల్, బేతాళ వెంకటయ్య, ఉద్యోగ విభాగం అధ్యక్షులు కుందనపల్లి సిద్దిరాములు ప్రధాన కార్యదర్శి కట్కూరు రమేష్, వృత్తిదారుల విభాగం అధ్యక్షులు కందుకూరి యాదయ్య ప్రధాన కార్యదర్శి కాటుకూరి నరసయ్య, యువత విభాగం అధ్యక్షులు గంగాదారి సాగర్ లను 23 గ్రామాల అధ్యక్ష కార్యదర్శుల సమక్షంలో యాదగిరిగుట్ట మండల కుమ్మర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర వృత్తిదారుల విభాగం ప్రధాన కార్యదర్శి గంగాధరి జంగయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి తాడూరి ఆంజనేయులు, అసోసియేట్ అధ్యక్షు లు తాడూరి వెంకటేష్, సలహాదారులు గంగాధర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దొమ్మాట మహేష్, జిల్లా కార్యదర్శి గుమ్మడిల్లి రమేష్, ఉద్యో గ విభాగశీ అధ్యక్షులు తాడూరి సత్యం, యువత విభాగం అధ్యక్షులు జివిలీ కపల్లి వెంకటేష్, జిల్లా ప్రచార కార్యదర్శి గుమ్మిడెల్లి భాస్కర్ల తోపాటు యాదగిరిగుట్ట మండల 23 గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కుమ్మర సంఘం సీనియర్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బస్సు ఢీకొని వ్యక్తి కి తీవ్ర గాయాలు.. చికిత్స పొందుతూ మృతి

**చిలుకూరు, జూన్ 14 (విజన్ఆంధ్ర):**



చిలుకూరు మండల కేంద్రం మిడ్స్ కాలేజ్ సమీపంలో కోదాడ – మిర్యాలగూడ జాతీయ రహదారిపై శనివారం రాత్రి ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి శనివారం సుమారుగా 8:30 గంటల సమయంలో మునగాల మండలం గణపవరం గ్రామానికి చెందిన గోపిరెడ్డి కోటిరెడ్డి (38)లారీ క్లీనరు హోటల్ లో టిఫిన్ చేసి తిరిగి లారీ వద్దకు వెళ్ళుటకు రోడ్డు దాటుతుండగా కోదాడ వైపు నుండి మిర్యాలగూడెం వైపుకు వెళ్ళుతున్న మిర్యాలగూడ డిపోకు చెందిన బస్సు వేగంగా గోపిరెడ్డి కోటిరెడ్డి ని ఢీకొట్టడంతో తలకు శరీర భాగంలో బలమైన గాయాలు కాగా హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయినాడు. అతని అన్న గోపిరెడ్డి సంజీవరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై బి హనుమా నాయక్ తెలిపారు.

## ఆర్టీసీ కండక్టర్ పుల్సు మధు సేవలు మరవలేనివి..

**నూతనకల్, జూన్ 14 (విజన్ ఆంధ్ర)**




ఆర్టీసీ లో కండక్టర్ గా 20 సంవత్సరాల పాటు సేవలందించి అనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందిన ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో ఉపాధ్యక్షులు పుల్సు మధు సేవలు మరవలేనివని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామం లోని వారి నివాసంలో మధు భౌతికకాయం పై పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టీసీ రక్షణ –కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ చేస్తున్న పోరాటంలో మధు భాగస్వామ్యం అవుతూ ఒక వైపు ఉద్యోగ భాధ్యత, మరో వైపు యూనియన్ బాధ్యతలను నిర్వర్తిస్తూ తన సేవలను కొనసాగించడం గర్వకారణం అని అన్నారు.డ్యూటీలో ప్రయాణికుల పట్ల,గ్రామంలో ప్రజల పట్ల ఎంతో స్నేహభావంగా ఉండేవారని నీతి నిజాయితీతో పట్టుదలతో ఉద్యోగాన్ని నిర్వర్తించి నేడు భౌతికంగా మన ముందు లేకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు.డిపో అసిస్టెంట్ మేనేజర్ సైదులు,ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ మాట్లాడుతూ మధుగారు డ్యూటీ పట్ల నిబద్ధత గా పనిచేసేవారని చాలా క్రమశిక్షణ కలిగిన ఉద్యోగి అని కొనియ ాడారు.ఉద్యోగం– కార్మికుల ఉద్యమాలు రెండు కళ్ళుగా భావిం చి చాలా క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకుతమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,కార్పొరేషన్ ద్వారా అంత్యక్రియల ఖర్చులకోసం 30'000/– రూపాయలను కుటుంబ సభ్యులకు అందించారు.కార్పొరేషన్ ద్వారా వచ్చే బెనిఫిట్స్ అన్ని కూడా త్వరలో వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి,పులుసు సత్యం,మండల నాయకులు అల్లిపురపు సంజీవరెడ్డి,శ్రీనివాస్,అంజపల్లి లక్ష్మయ్య,ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో అధ్యక్షులు రవి,నాయకులు శ్రీ కంఠం,సుధాకర్(ఎల్ వో),వీరాస్వామి, షఫీ,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శులు బత్తుల తిరుమలేష్,బొజ్జ విజయ్, ఇరుగు రమేష్ ,కట్ట నర్సిరెడ్డి, పులుసు వెంకన్న,సత్తయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తుంది

**భువనగిరి, జూన్ 14(విజన్ ఆంధ్ర):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తెలంగాణ ప్రజలకు మోసపూరిత హామీలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోనిఐదో వార్డ్ కౌన్సిలర్ తుమ్మల యాస్మిన్ నగేష్ ఇంటికి వచ్చేసిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ పై ప్రజలు అవగాహన పెంచుకోవాలని ,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి తప్పుడు ప్రచారన్ని నమ్మవద్దని అలాగే నిజమైన ఓటర్ను ఒక్కరి ఓటు కూడా తొలగించుకుండా చూడవలసిన బాధ్యత బిఎల్ ఓ,బి ఎల్ ఎ లపై ఉందని తెలి పారు. అలాగే బి ఎన్ తిమ్మాపురం భూ నిర్వాసితులను ప్రభుత్వం మాయమాటలు చెప్పి మోసం చేస్తుందని బాధితులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని తెలిపారు.తదుపరి మోదీ ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 5 వ వార్డు లో ఇంటి ఇంటికి తిరిగి మోదీ గారి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ ,రాష్ట్ర నాయకులు పోతంశెట్టి రవీందర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ ,నర్ల నర్సింగరావు ,కోళ్ల బిక్షపతి,చందా మహేందర్ గుప్తా ,సుర్వి శ్రీనివాస్ గౌడ్,సోమ్నర్సయ్య,పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ,కౌన్సిలర్ బండారు స్వర్ణలత ,ప్రధాన కార్యదర్శి ఉడత భాస్కర్ ,బుగ్గ దేవేందర్,ఉపాధ్యక్షులు బెజ్జంకి రామకృష్ణారెడ్డి ,కొల్లూరు సతీష్ ,గుల్లన తిరుమలేష్ ,నమోదు రాజు చారి ,ఏదుగాని సంతోష్ ,కారుపాటి రాజు ,ఎంజాల మల్లికా ,బండారి భరత్, మందు నరసింహ ,వంతు సన్నీ,కూర రాము,నరేష్ గౌడ్,రాహుల్ సింగ్,సాయి పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**చిలుకూరు జూన్14 ( విజన్ ఆంధ్ర)**



చిలుకూరు మండలం లో ని మాధవ గూడెం గ్రామంలో సెంటు భూమిలేని పేద ప్రజలకు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుడిగే ఆది నారాయణ పత్రికా ప్రకటనలు తెలియ జేశారు.పార్టీలకు అతీతంగా గ్రామంలో వున్న నిరుపేదలను గుర్తించి, వారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించి వారి అభివృద్ధికి దోహదపడాలని అన్నారు, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎటువంటి అవకతవకలు జరిగిన కలెక్టర్ ఆఫీసును ముట్టడించడానికి కూడా వెనకాడబోమని ప్రకటన ద్వారా హెచ్చరించారు.

## భగవద్గీత పఠనంతో మనిషి జీవనశైలి లో మార్పు

**–చెరువుగట్టు ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మ**

**నార్కట్ పల్లి, జూన్ 14(విజన్ ఆంధ్ర ):**



మానవ జీవనశైలిని తెలియపరుస్తూ సక్రమ మార్గంలో కొనసాగేలా చేసే గ్రంథమే భవద్గీతని, ఈ గ్రంథాన్ని ప్రతి ఒక్కరు చదివి విజ్ఞానాన్ని పొంద గలగాలని చెరువుగట్టు ఆలయ ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శ్రీ వారిజాల వేణు గోపాల స్వామి దేవ స్థానం లో భగవద్గిత గ్రంథాలను ప్రజ్ఞాపురం శ్రవణ్ కుమార్ లీలావతి దంపతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కు నార్కెట్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జెర్రిపోతుల భరత్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవద్గీత ప్రచారక నిర్వాహ కులు ప్రజ్ఞాపురం. శ్రవణ్ కుమార్ లీలావతి దంపతులు ఇలాంటి చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరు. భవద్గీత జ్ఞానాన్ని. ఆస్వాదించి జీవితాన్ని మార్చుకోవాలని అంతేకా కుండా మరో ముగ్గురికి భగవద్గీత యొక్క విశేషాలు తెలియపరచి హిం దూ ధర్మాన్ని,సనాతన ధర్మాన్ని వ్యాప్తి చెందేలా కృషి చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ చెందిన గోవింద దాస్ ప్రభు జి, వేద పండితులు, కళాశాల ప్రిన్సిపాల్ శైలేంద్ర శర్మ., వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్. దోసపాటి ప్రసాద్,అమ్మల కోవెల ఆలయ చైర్మన్ దేవరశెట్టి నారాయణ,రామ్ కర సేవకులు. డాక్టర్ పాల్వాయి భాస్కర రావు. చెరువుగట్టు ధర్మకర్త. సంపత్. మాజీ ఎంపీటీసీ. రాధారపు బిక్షపతి విజయలక్ష్మి. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు. మేడమైన శ్రీనివాస్ యాదవ్. పట్టణ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు. రామలింగం. బిజెపి నాయకులు. పాలకూరి రమేష్. పసునూరి సంపత్. దేవాలయ ధర్మకర్తలు. ఐత రాజు రమేష్. అర్చకులు. పట్టణానికి చెందిన ప్రముఖులు. డాక్టర్ ప్రసాద్. మునుకుంట్ల గణేష్. సామ కొండల్ రెడ్డి. గంధం భాస్కర్. మోహన్ రావు. లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## కల్నల్ సంతోష్ బాబు ఆల్ ఇండియా ఫిడె రేటెడ్ చెస్ పోటీలలో పాల్గొనాలి..

**సూర్యాపేట జూన్ 15:(విజన్ ఆంధ్ర)**

జూలై నెల 11,12వ తేదీలలో హైదరాబాదులోని నిజాంపేట్ రోడ్డు బాచుపల్లి లో ఎల్ ఎ న్ కె చెస్ అకాడమి, తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ మరియు ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే మహా వీర చక్ర కల్నల్ సంతోష్ బాబు ఆల్ ఇండియా ఓపెన్ ఫిడ్ రేటెడ్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ లో ఆసక్తిగల విద్యార్థులు పాల్గొని బహుమతులు గెలుపొందాలని సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గందూరి కృపాకర్ అన్నారు. ఆదివారం సూర్యాపేటలోని టి టి డి కళ్యాణ మండ పం లో కల్నల్ సంతోష్ బాబు ఫిడె చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలను సూర్యాపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యా ెఎట జిల్లాలో తాము నిర్వహించే చెస్ పోటీలలో పాల్గొని చాలా మంది విద్యార్థులు ఇతర ప్రాంతాలలో జరిగే చెస్ పోటీలలో విజేతలుగా నిలుస్తున్నారని అన్నారు. ఆదివారం జరిగిన చెస్ పోటీలలో గెలుపొందిన విజేతలు ఇందిర, రవికుమార్, దీక్షిత్, జతిన్ రెడ్డి, అఖిలేష్, చిద్విలాసిని లకు ఆయన బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా అసో యేషన్ కార్యదర్శి సంతోష్, ట్రెజరర్ వెంకట మురలి, ఉపాధ్యక్షులు సాయికుమార్, జాయింట్ సెక్రెటరీ లింగా రెడ్డి , ఆర్గనైజర్ కోచ్ శ్రీనివాస రాజు, మనోజ్ రెడ్డి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా

## కాళీమాత కు ప్రత్యేక పూజలు

**నార్కట్ పల్లి, జూన్ 14(విజన్ ఆంధ్ర ):**



పట్టణ కేంద్రంలోని సూర్తి కాలేజీ దగ్గర గురిజ అశోక్ స్వామి నిర్మాణం చేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ శ్రీకాళీమాత కు అధిక జ్యేష్ఠ మాసం సందర్భంగా అమావాస్య రోజున కాళీ మాత కు ఆలయ వ్యవస్థా పకులు గురిజ అశోక్ స్వామి అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తర పల్లి నరసింహచార్యుల ఆధ్వ ర్యం లో ప్ర త్యేక పూజలు నిర్వహిం చారు ముందుగా గణపతి పూజ పుణ్యాహవాచనం నవగ్రహ మండప పూజ అమ్మా వారికి అమ్మనబోలు ఇంద్రారెడ్డి స్వప్న దంపతులు కాళీ మాత కు రక్తాభిషేకం పంచామృత అభిషేకం నూతన పట్టు చీరలు తో తులసి దండలు చామంతి మందార పువ్వుల దండలు వేప మండలతో భక్తులకు ఆకర్షణీయమైన అలంకరణతో కనుల విందుగా కనిపించిది భక్తులు పూనకాలతో జేజేల ధనులతో అమ్మా రిని కోరిన కోర్కెలు తీర్చమని వేడుకున్నారు ఈ కార్యక్రమం లో గురిజ రామచంద్రుడు గురిజ క్రాంతి బందారు గణేష్ ఉపేందర్ చారి (చార్మి) కోర్పోలరవిందర్ రెడ్డి ఆమన గంటి సతీష్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ కాంగ్రెస్ శాఖలకు నూతన అధ్యక్షుల ఎన్నిక

**గుండాల, జూన్ 14(విజన్ ఆంధ్ర):**



ఆలేరు నియోజకవర్గం గుండాల మండలంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా ఆధ్వర్యంలో సుద్దాల, బురుజుబావి గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సుద్దాల గ్రామ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గూడ రవి, ఉపాధ్యక్షుడిగా జంపాల సోమన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యమగాని బాలకృష్ణ, మహిళా విభాగం అధ్యక్షురాలిగా కల్లెం పున్నమ్మ, సోషల్ మీడియా కన్వీనర్గా యమగాని సతీష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా బురుజుబావి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వల్లాల మహేందర్, ఉపాధ్యక్షుడిగా వల్లపు రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వల్లాల రవి, సోషల్ మీడియా కన్వీనర్గా అవిరెండ్ల బాలరాజును ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన నాయకులు గ్రామ స్థాయిలో ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ల డంతో పాటు గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యుడు పోడిశెట్టి వెంకన్న, బురుజుబావి సర్పంచ్ వల్లాల రమేష్, కొమ్మాయిపల్లి సర్పంచ్ తాండ్ర నారాయణస్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మదూరి నరేష్ రెడ్డి, గూడ రవికుమార్, దంతూరి మల్లయ్య, బాలరాజు, ఆంజనేయులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ టీచర్ కోర్సులకు

## దరఖాస్తుల ఆహ్వానం

**కోదాడ, జూన్ 14 (విజన్ ఆంధ్ర):**



కోదాడలోని లక్ష్య ఎడ్యుకేషన్ అకాడమీ ద్వారా ప్రభుత్వ వృత్తి విద్య కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు కోఆర్డినేటర్ అనంతుల సతీష్ తెలిపారు. ప్రీ ప్రైమరీ టీచర్ ట్ర యినింగ్, యోగా, ల్యాండ్ సర్వేయర్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ అసిస్టెంట్, ఎలక్ట్రిషన్, బ్యూటీషన్, ఆఫీస్ ఆటోమే షన్ కోర్సులకు 15 నేడే చివరి అవకాశం దరఖాస్తులు స్వీకరిం చ నున్నట్లు పేర్కొన్నారు.10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రభుత్వ ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయబడతాయని తెలిపారు. ఆసక్తి గల వారు ఎస్ఎస్సి మెమో ఆధార్ కార్డు, ఫోటో తీసుకొని రాగలరు నయా నగర్‌లోని బ్రిలియంట్ స్కూల్ పక్క న ఉన్న లక్ష్య డిస్టెన్స్ అకాడమీని సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9542107771 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

**గుండాల, జూన్ 14 (విజన్ ఆంధ్ర):**



గుండాల మండల కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ, గత 12 సంవత్సరాల కాలంలో భారతదేశం ప్రపంచ వేదికపై మరింత బలమైన దేశంగా ఎది గిందని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల విస్తరణ, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్, ఉజ్వల యోజన, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలు లబ్ధి పొం దారని తెలిపారుకేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.మండల అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెడా నాగయ్య, మండల ఉపాధ్యక్షుడు వెంపటి సురేష్, మండల జనరల్ సెక్రటరీ కప్పరి నాగిరెడ్డి, బీజేవైఎం అధికార ప్రతినిధి మచ్చ వివారెడ్డి, సీనియర్ నాయకుడు కొటారి రుద్రయ్య, బూత్ అధ్యక్షుడు ఆవుల సాయి తేజ, భూత్ అధ్యక్షుడు సోమ్రాజ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.10,180 ఆర్థిక సహాయం

**గుండాల, జూన్ 14 (విజన్ ఆంధ్ర):**



గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ వర్రె బలమక్క మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఉపాధి కార్మికులు అండగా నిలిచి మానవత్వాన్ని చాటారు. తమతో కలిసి పనిచేసిన సహచర కూలీ కుటుంబం కష్టాల్లో ఉందని భావించిన ఉపాధి హామీ కూలీలు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.10,180 నగదును మృతుడి భార్య కవిత, కుమారుడు ,కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూలీ సంఘం నాయకుడు కొమ్మగళ్ళ చంద్రయ్య, వికలాంగుల హెల్పింగ్ సొసైటీ ఫౌండర్ సింగారం రమేష్, శ్రమ మిత్ర సహాయకుడు పురుషోత్తం, మేట్స్ కొదారి మాధవి, గురుకు శ్వేత, బొడ్డుపల్లి రేణుక, పంజాల రజిని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బూత్ ఏజెంట్ల అవగాహన సదస్సు

**బీబీనగర్, జూన్ 14 (విజన్ ఆంధ్ర)**



యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భువనగిరి నియోజకవర్గ స్థాయి సర్ పై బూత్ ఏజెంట్ల అవగాహన సదస్సులో బి.ఆర్. ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, నేడు రాష్ట్రంలో పాలన పూర్తిగా అస్తవ్యస్తమైందని నాయకులు విమర్శించారు. రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రజలంతా గమనిస్తున్నారని మండిప డ్డారు.కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. రాబోయే రెండు, రెండున్నర సంవత్సరాలు పార్టీ శ్రేణులన్నీ కష్ట పడి పనిచేయాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గంలో ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే కేవలం శంకుస్థాపనల పేరుతో కొబ్బరికాయలు కొడుతున్నారే తప్ప, ఒక్క రూపాయి నిధులు కూడా తీసుకురాలేదని, ఈ వాస్తవాలను ప్రజ ల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ చెబుతున్న అబద్దాలను తిప్పికొడుతూ, ప్రజా పక్షాన పోరాడేందుకు బీఆర్ఎస్ శ్రేణులన్నీ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.